క్లుప్తంగా

విజేతలకు సర్టిఫికెట్ల అందజేత



మోపాల్: మండలంలోని ఫిట్‌నెస్ ఇండోర్ స్టేడియంలో సోమవారం నిజామాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–15, 17, 19 క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సంఘ కార్యదర్శి కిరణ్‌కుమార్, కోశాధికారి సాయిరెడ్డి మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాల మంది క్రీడాకారులు పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరచారని తెలిపారు. ఓడిపోయిన వారు నిరుత్సాహపడవద్దని, గెలుపు కోసం శ్రమించాలని సూచించారు. అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, జయప్రకాశ్, నర్సింహ పాల్గొన్నారు.

నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం విద్యార్థి సంఘాలు(ఎన్‌ఎస్‌యూఐ, ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఏఐపీయూఎస్) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, కార్యదర్శి విఘ్నేష్ మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు. నాయకులు రఘురాం, నరేందర్, కర్క గణేష్, అనిల్, నితిన్ రెడ్డి, ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

స్థల పరిశీలన



మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి) పరిధిలోగల బొడ్డులగడ్డ స్థలాన్ని ఆదివారం రాత్రి నిరుపేదలు కబ్జా చేయడంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో 4వ టౌన్ ఎస్సై సంజీవ్ సోమవారం సదరు స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఇరువర్గాలను ఎస్సై సముదాయించారు. నేడు రెవెన్యూ అధికారుల సమక్షంలో స్థలం కబ్జాపై చర్చించి ద్దామని ఎస్సై సూచించారు. అనంతరం ఇరు వర్గాలతో పోలీస్‌స్టేషన్‌లో చర్చించారు. గ్రామస్తులు చిలుక సాయిలు, పెద్ద భూషన్, శ్రీనివాస్, బాల్‌నర్సయ్య, పేదలున్నారు.

వైద్యులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో సోమవారం గుండె వైద్య నిపుణులు సదానందరెడ్డి, సందీప్‌రావు, సంజయ్ కుమార్, అవీన్ సనర్‌లను సెంటర్ హెడ్ డాక్టర్ స్వామి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌లో పదివేలకుపైగా గుండె ప్రక్రియలు, గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణమన్నారు. ఈసందర్భంగా వైద్యులను సన్మానించినట్లు తెలిపారు. సీనియర్ గుండె వైద్య నిపుణులు సదానందరెడ్డి మాట్లాడుతూ.. యువత ఎక్కువ గంటల పాటు నిద్రలేకుండా పనిచేసే వృత్తుల్లో ఉండటం బాగా పెరిగింది. దీంతోపాటు తీవ్రమైన శారీరక/మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం వంటివి గుండెపోటుకు దారితీస్తున్నాయన్నారు. ఇందుకోసం యువత తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీఎంఎస్ యజ్ఞ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకుడికి..



నిజామాబాద్‌నాగారం: సమాజ సేవకుడు, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబును సోమవారం హైదరాబాద్ బోడుప్పల్‌లోని నిమిషాంబికా దేవి ఆలయంలో వేదపండితులు ఆశీర్వదించి,సన్మానించారు. మనశ్శాంతి కోవెల ఆశ్రమ ఏర్పాటుకి అమ్మ వారి అనుగ్రహం తోడవుతుందని వేద పండితులందరు దీవించారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మహేశ్

నిజామాబాద్‌అర్బన్: జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షుడు మహేశ్‌ను ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



సారంగాపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



నగరంలోని ఈద్గాలో ప్రార్థనలు చేయిస్తున్న మత పెద్ద







ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సాక్షినెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అన్ని మండలాలు, గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థలను నిర్వహించారు. నగరంలోని బర్కత్‌పుర, ఖిల్లా రోడ్డు, ఆజంరోడ్ గోల్ హనుమాన్, శాంతినగర్ ప్రాంతాల్లోని మసీదులు ఈద్గాల్లో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ధనికులు పేదలు అనే తారతమ్యం లేకుండా సమాజంలో అందరూ ఒకటే అనే భావన కలగాలని మత పెద్దలు బోధించారు. పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఒకరినొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేద ముస్లింలకు దుస్తులు, నిత్యావసర వస్తువులను దానం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.



డిచ్‌పల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ధర్పల్లిలో..



తాడెం గ్రామంలో..

ఆధ్యాత్మికం

వైభవంగా శివుడి విగ్రహ ప్రతిష్ఠాపన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలోని మోపాల్ వైకుంఠధామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా మహాశివుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అంతకుముందు గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొని శివుడి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు గ్యాదె జనార్దన్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, తుల శోభన్, దండు నర్సయ్య, రొడ్డ రాజేశ్వర్, నర్సింహారావు, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

శంభుని గుడిలో అన్నదానం



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: నగరంలోని నెహ్రూ పార్క్ వద్ద ఉన్న శంభుని గుడిలో సోమవారం అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ గాండ్ల లింగం పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదానంలో భాగంగా సోమవారం సుమారు 600 మందికి అన్నదానం చేసినట్టు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అలాగే భక్తులు రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మ తల్లి, హనుమాన్, ఏకశిల స్తంభం వద్ద పూజలు నిర్వహించారు. నందీశ్వర మహారాజ్ స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి, పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన స్వీకరించారు. ఆర్మూర్ కోర్టు పీపీ ఖాందేష్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, హజారి సతీష్, కొంతం మంజుల మురళి పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో..



బోధన్ రూరల్: మండలంలోని రాజీవ్ నగర్‌తండాలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామస్తులు సోమవారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేధ్యాలను సమర్పించారు. గ్రామస్తులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ, అక్లూర్, మోతె గ్రామాల మధ్య ఉన్న తారురోడ్డు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు వరదనీరు రోడ్డుపై ప్రవహించి రోడ్డు అంచుభాగం పూర్తిగా కొట్టుకుపోయింది. రోడ్డు కోతకు గురైన చోట వాహనాలు ఏమాత్రం అదుపుతప్పినా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ రోడ్డువెంట పచ్చలనడ్కుడ గ్రామస్తుల తమ పంట పొలాలకు వెళ్తుంటారు. అక్లూర్, మోతె గ్రామస్తులు ఆర్మూర్‌కు, జక్రాన్‌పల్లి మండలాల గ్రామాలకు సైతం ఈ దారివెంటే వెళ్తారు. ప్రస్తుత వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే మట్టి కొట్టుకుపోయిన చోట తారురోడ్డు కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పచ్చలనడ్కుడ,అక్లూర్ గ్రామాల మధ్య కోతకు గురైన రోడ్డు

ఐఎఫ్‌టీయూ సభను విజయవంతం చేయాలి



బోధన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో ఈ నెల 23న జరిగే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభను అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య కోరారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర కౌన్సిల్ వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వరదయ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. సాయిలు, సురేష్, గంగాధర్‌గౌడ్, లక్ష్మాగౌడ్, సాయాగౌడ్ పాల్గొన్నారు.

అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలి



బాల్కొండ: ముప్కాల్ గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు జోగు నర్సయ్య, మాజీ సర్పంచ్ పృథ్వీ వల్లభ్ డిమాండ్ చేశారు. ముప్కాల్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముప్కాల్ గ్రామ పంచాయతీ పరిధిలో భూకబ్జాలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అధికారం చేతిలో ఉందని అనేక అక్రమాలకు జీపీ గత పాలకవర్గం పాల్పడిందని ఆరోపించారు. ముప్కాల్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను డీపీవో విచారణ చేపట్టి వెంటనే కూల్చి వేయాలన్నారు. లేదంటే బీఆర్‌ఎస్ తరపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల జాతీయస్థాయి బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సదరు విద్యార్థులకు సోమవారం క్రీడా పరికరాల కిట్లను ప్రిన్సిపాల్ నరసయ్య పంపిణీ చేశారు. విద్యార్థులు హేమంత్, శ్రీకాంత్, హర్షవర్ధన్, విశాల్, అన్వేష్, తిరుపతి, స్నేహిత్, శ్రీకాంత్, సాత్విక్, ప్రదీప్, హర్షిత్, అజయ్ పోటీలకు ఎంపిక కాగా, వీరికి కోచ్ మేనేజర్లుగా అనికేత్ సంతోష్, అనిల్ వ్యవహరించనున్నారు. ఈనెల 19 నుంచి 23 వరకు బెంగళూరులో జరగనున్న పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

యోగా శిక్షణ కేంద్రం ప్రారంభం

రుద్రూర్: మండల కేంద్రంలో పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని సోమవారం పతంజలి యోగా సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మహాజన్ విశ్వనాథ్ ప్రారంభించారు. నాలుగు రోజులు శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

నిబద్ధతతో పనిచేస్తే పదవులు వరిస్తాయి

సుభాష్‌నగర్: బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తే పదవులు వరిస్తాయని, ఇందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిదర్శనమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఢిల్లీలోని శాస్త్రీభవన్‌లోగల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కార్యాలయంలో ఇటీవల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డిని సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి రెండోసారి కేంద్ర మంత్రిగా, నాలుగు సార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారని గుర్తుచేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. మోదీ 3.0లో తెలంగాణ నుంచి ఇద్దరికి అవకాశం కల్పించినందుకు ప్రధానికి, పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

డిచ్‌పల్లిలో విద్యుత్ ప్రజావాణి

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సబ్ స్టేషన్ వద్ద సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వినియోగదారులు ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించినట్లు ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ సాయిలు తెలిపారు. విద్యుత్తు బిల్లు, విద్యుత్ వైరుకు సంబంధించిన ఫిర్యాదులు రాగా, అక్కడిక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



డిచ్‌పల్లిలో వినతిపత్రం అందజేస్తున్న వినియోగదారులు



మోపాల్ మండలంలో..

మోపాల్: మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు కోసం మిషన్ తాడెం సబ్‌స్టేషన్‌లో సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించారు. కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు వచ్చినట్లు విద్యుత్ శాఖ ఏఈ బాబా శ్రీనివాస్ తెలిపారు. జీరో బిల్లుల కోసం పలువురు వినియోగదారులు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలుంటే ప్రజావాణి కార్యక్రమంలో నమోదు చేయించుకుంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

పంటలకు ప్రాణం పోసిన వాన

బాల్కొండ: మృగశిర కార్తె గడిచి వారం రోజులు గడిచిన చినుకు కురువక అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్న సమయంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం ఊరటనిచ్చింది. ప్రస్తుత సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటి నుంచి వర్షాలు లేకపోవడంతో రైతులు సాగు చేయలంటే భయపడ్డారు. కొందరు రైతులు సాహసం చేసి పంటలను సాగు చేశారు. కానీ వర్షాలు కురువక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రస్తుతం కురిసిన వర్షాల వల్ల ఆరు తడిపంటలు ప్రాణం పోసుకున్నాయి. కొందరు రైతులు పసుపు, మక్క, సోయా పంటలను విత్తడంలో బిజీ అయ్యారు. మరి కొందరు వరి నారు పోయుటకు సిద్ధమయ్యారు.



నాగంపేటలో సాగవుతున్న మక్కపంట

రైతు సమాచారం

నేడు వరిసాగుపై అవగాహన

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో నేడు(మంగళవారం) ఉదయం 9.30 గంటలకు రైతులకు వానాకాలంలో వరి సాగు అనే అంశం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,600	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	66,970	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	75	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	90	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	25	50
వంకాయ	35	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	120	150	గోరుచిక్కుడు	60	90
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	100
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)–10.50, 01.45, 4.40,7.35,10.30
స్క్రీన్-2	మహారాజా(తెలుగు)–1.45,4.45, 7.45– హరోంహర(తెలుగు)– 10.30
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)–10.40, 10.40 హరోంహర(తెలుగు)–1.40,7.35 నీదారే నీకథ(తెలుగు)–4.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హరోంహర(తెలుగు)–10.45,7.25, 10.40 ఇన్‌సైడ్–2(3డీ ఇంగ్లీష్) –2.00 మహారాజా(తెలుగు)–4.20
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్–2(3డీ ఇంగ్లీష్)–11.25 5.00 మనమే(తెలుగు)–1.45,7.20, 10.35
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)–10.45 10.40 మ్యూజిక్‌షాప్ మూర్తి (తెలుగు)– 1.50 హరోంహర(తెలుగు)–4.40 నీ దారే నీ కథ(తెలుగు) –7.55
స్క్రీన్-4	చందు చాంపియన్(హిందీ)–10.15,1.25,7.20,10.30 ముంజె (హిందీ)– 4.35
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్(హిందీ)
విజయ్	హరోంహర(తెలుగు)